మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 26 నవంబరు 2023 పేజీలు 8


## పట్నంకు కొడంగల్‌లో..
# ఎదురుగాలి



- ప్రచారంలో తలోదిక్కు టిఆర్‌యస్ నేతలు
- కెసిఆర్ సభ తర్వాత మారని పరిస్థితులు

**మహబూబ్‌నగర్‌బ్యూరో, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార పార్టీ టిఆర్‌యస్ అభ్యర్థికి ఇబ్బందులు తప్పడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న తరణంలో అన్ని రాజకీయ పార్టీలు విస్తృత ప్రచారానికి దిగారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. గతంలో కూడా యంఎల్‌ఏగా పనిచేసిన అనుభవం ఉన్న ఆయన ఈసారి గెలిస్తే ముఖ్యమంత్రి రేసులో ఉన్న అభ్యర్థి కావడం వల్ల కొడంగల్ నియోజకవర్గంలో ప్రజల్లో అంచనాలు పెరిగాయి. రేవంత్‌రెడ్డిని గెలిపిస్తే కొడంగల్‌కు అన్ని విధాల అభివృద్ధి చెందుతున్నదనే భావంతో స్థానిక ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అయితే ఈయనకు పోటీగా మరోసారి టిఆర్‌యస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన సిట్టింగ్ యంఎల్‌ఏ పట్నం నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో వెనుకబాటుకు గురియైనట్లు ప్రజల్లో చర్చ జరుగుతుంది. టిఆర్‌యస్ నాయకులు కార్యకర్తలు పట్నం నరేందర్‌రెడ్డి యంఎల్‌ఏగా పనిచేసిన హయాంలో కొంతమందికి సరియైన గుర్తింపు లేకపోవడం వల్ల ఈ సారి ప్రచారంలో ఎవరికి వారుగా తలోదిక్కు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్నం నరేందర్‌రెడ్డికి సోదరుడు అయిన రాష్ట్ర మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మిగతా 2లో



## కెసిఆర్ పాలన నుండి
# ప్రజలు విముక్తి కోరుతున్నారు

- బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ తరుణ్‌చుగ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** బంగారు తెలంగాణ పేరిట అధికారం పీఠం ఎక్కిన ముఖ్యమంత్రి కెసిఆర్ పది సంవత్సరాల పాటు అవినీతి అరాచక పాలన కొనసాగించాలని ఈ ఎన్నికల్లో పాలన నుండి ప్రజలు విముక్తి కోరుతున్నారని బిజెపి రాష్ట్ర ఇన్‌ఛార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. శనివారం జిల్లా బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను వచ్చించారని విమర్శించారు. లోక్‌తంత్రకు బదులు లూటీతంత్రగా మారారని ఘాటుగా విమర్శించారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, కార్మికులు, కూలీలు పేద మిగతా 2లో

**దా**నం అన్నది గుప్తంగా ఉండాలన్నది శాస్త్రం చెపుతుంది. ఎడమచేత చేసినదానం కుడిచేతికి, కుడిచేతచేసినదానం ఎడమ చేతికి తెలియరాదన్నది కూడా పెద్దల మాట. అలాంటిది చట్టబద్ధంగా తప్పని పరిస్థితుల్లో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను రాజకీయ ప్రచారానికి వ్యాపార ధోరణితో వాడుకుంటూ స్వచ్ఛందానికి కూడా వెలకట్టడం ఏమేరకు దానం కిందికి వస్తుంది. సమాజ సేవ ఎలా అవుతుంది అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. వ్యాపారంలో వచ్చిన లాభాలను సేవా కార్యక్రమాలపేరిట రాజకీయ వ్యాపారంలా మార్చి వేసినట్లు పలువురు భావిస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన వ్యాపార వేత్త ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన సేవలకు ఓటు విలువ కట్టి ఎన్నికల ప్రచారం సందర్భంగా వాడుకోవడం స్వచ్ఛంద, దానం సేవ అన్న పదానికి అర్థం లేకుండా పోయిందన్న భావనకూడా వ్యక్త మవుతున్నది. – **నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్**



ఎన్నికల ప్రచార సభలో మర్రి జనార్ధన్ రెడ్డి


- ఆదాయంలో సమాజసేవా నిబంధన
- స్వచ్ఛందం అటూ గొప్పలు
- ఎన్నికల వేళ ప్రచారా స్త్రాలుగా
- స్వచ్ఛందానికి ఓటు వెల

# స్వచ్ఛందమా ? రాజకీయ పెట్టుబడా ?

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే ప్రస్తుత బిఆర్‌ఎస్ అభ్యర్థి మర్రిజనార్ధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో వినూత్న పద్ధతులు అవలంభిస్తున్నారు. తన వ్యాపారంలో వచ్చిన ఆదాయం చట్ట ప్రకారం కొంత శాతం సేవా కార్యక్రమాలకు వినియోగించాల్సి ఉంది. ఓ ట్రస్టు పేరిట ఆయన చేసిన సేవలన్ని ఆకోవలోకే వస్తాయి. అయితే వాటిని తన ఎన్నికల ప్రచారాస్త్రాలుగా మలుచుకుంటూ ముందుకు సాగుతున్నారు. కొన్ని పాఠశాలల నిర్మాణం, సామూహిక వివాహాలు, యువతకు డ్రైవింగ్‌లైసెన్స్‌లు ఇప్పించడం, తక్కువ ధరకే క్యాంటిన్ భోజనాలు ఇలా పలు కార్యక్రమాలను టివి యాంకర్లు, ఆర్టిస్టులు ఇతర కళాకారులచేత వావ్.. బేష్.. అద్భుతం.. మహా అద్భుతం అంటూ డైలాగులు వల్లిస్తూ ప్రమోట్ చేయిస్తున్నాడు. దీంతోపాటు ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యక్రమాలకుసైతం ఆర్టిస్టులతో రాజకీయ మెకప్ వేయిస్తున్నాడు. మర్రి ట్రస్టు సామూహిక వివాహాల విషయంలో మాజీమంత్రి ఇటీవలే కాంగ్రెస్‌ను వీడి బిఆర్‌ఎస్‌లో చేరిన నాగంజనార్ధన్ రెడ్డి సైతం సామూహిక వివాహాలకు అయిన ఖర్చు ఆదాయ పన్నులెక్కల్లో ఎక్కువగా చూపిస్తున్నారంటూ ఆరోపణలుచేశారు. లెక్కలు బయటపెట్టాలంటూ ఛాలెంజ్‌కూడాచేశారు. సరే లెక్కల మాటెలా ఉన్నా తాను పేదరికంనుండి వచ్చానని పేదలకు సేవచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఒక వైపు చెప్పుకుంటూనే ఎమ్మెల్యే ఆయన సతీసమణిలు ఏఏ కార్యక్రమాలు ఎంతమందికి చేశామో వారంతా తమను ఆశీర్వదించాలంటూ ఎన్నికల ప్రచారం చేసుకోవడం చూస్తే స్వచ్ఛందసేవగా గాక మిగతా 2లో

# అర్ధరాత్రి మద్యం తరలింపు

- అధికారపార్టీనిర్వాకం
- స్పందించని ఎక్సైజ్
- తాపీగా వచ్చిన పోలీస్
- వైన్‌షాప్ సీజ్, లైసెన్స్ రద్దు
- మొక్కుబడిగా వివరాలు ఇచ్చిన ఎక్సైజ్ శాఖ




అర్ధరాత్రి దుకాణం తెరిచి వాహనాల్లో మద్యం తరలిస్తున్న దృశ్యం




నాగర్‌కర్నూల్‌లో వైన్‌షాప్‌సీజ్‌చేసినదృశ్యం

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎన్నికల సందర్భంగా మద్యం డబ్బు పంపిణికాకుండా పకడ్బంది చర్యలు తీసుకున్నట్లు అధికారులు చెబుతుండగా అధికారుల అండ దండలతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. విపక్షాల ఆరోపణలకు బలంచేకూర్చేలా నాగర్‌కర్నూల్ పట్టణంలో బస్టాండ్ సమీపంలో ప్రధానరోడ్డుపై ఉన్న ఓ మద్యందుకాణంనుండి శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత బిఆర్‌ఎస్ స్టిక్కర్లతో ఉన్న వాహనాలలో భారీగామద్యాన్ని తరలించారు. మద్యంతరలిస్తున్న విషయాన్ని వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు తాపీగా వాహనాలుఅక్కడనుండి వెళ్లిపోయినతర్వాత ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇక ఎక్సైజ్ అధికారుల తీరు మరింత ఘోరంగా ఉంది. ఓ ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు. సోషల్ మీడియాలో వార్తలు రావడం వీడియోలు వైరల్ కావడంతోపాటు నియోజకవర్గం మిగతా 2లో

# నా గెలుపు నాది కాదు.. శ్రమజీవులది

- సాగు నీళ్లు తెచ్చి బతుకు దెరువుకు బాటలు వేశా
- రేపటి భవిష్యత్తు వ్యవసాయమే
- పెద్దమందడిలో మంత్రి నిరంజన్ రెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** నా గెలుపు నాది కాదని, శ్రమజీవుల, రైతన్నల, ప్రజల గెలుపు అని మంత్రి సింగిరేడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పెద్ద మందడి మండలంలో ని గ్రామాల,తండాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం చేపట్టారు. సాగునీళ్లు తెచ్చి బతుకు దెరువుకు బాటలు వేశానన్నారు. నేను మాట్లాడే మిగతా 2లో

## పట్నంకు కొడంగల్‌లో ఎదురుగాలి

(మొదటిపేజీ తరువాయి)

కూడా కొడంగల్ నియోజకవర్గంలో తిష్టవేసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రజల నుండి స్పందన అంతంత మాత్రంగానే ఉందని తెలుస్తుంది. ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గంలో భారీ బహిరంగ సభ నిర్వహించి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా వచ్చి ప్రచారం నిర్వహించిన అధికార పార్టీ అభ్యర్థి పట్ల చాలా మందిలో వ్యతిరేకత ఉన్నట్లు స్పష్టమైంది. ఈ నేపథ్యంలో సీనియర్ జూనియర్లను కలుపుకొని ఎన్నికల ప్రచారంలో ముందుండి గెలుపే లక్ష్యంగా పనిచేయల్సిన బాధ్యత పట్నంపై ఎంతైన ఉందని పార్టీ సీనియర్లు పెదవి విరుస్తున్నారు. సిఎం సభ తర్వాత కూడా ఆ నియోజకవర్గంలో టిఆర్‌యస్ పార్టీలో ఎలాంటి మార్పు కనిపించక పోవడం కొసమెరపు.

## ప్రజలు విముక్తి కోరుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు అందిరిని నయవంచనకు గురిచేసిన టిఆర్‌యస్ ప్రభుత్వాన్ని ఖచ్చితంగా ప్రజలు గద్దె దింపడం ఖాయమన్నారు. కెసిఆర్ పాలన హయాంలో ఓటు అనేది పీడిత ప్రజలకు అర్థంకాని పరిస్థితిగా మారిందన్నారు. ఓటరే దేవుడు అన్న సూక్తి పక్కన బెట్టి డబ్బుతో ఓట్లను కొనోచ్చు అనే సంస్కృతి తీసుకొచ్చిన పాలకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వాతవరణం మారుతుంది. దీని ప్రకారం రాజకీయ వాతవరణం కూడా మార్పు ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటిస్తామని తరుణ్‌చుగ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి పాలనలో సొంత లాభాలు కుటుంబ పాలనకు ప్రధాన్యత ఇచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పాలన సాగించేది ప్రధాని కాదని కాంగ్రెస్ కుటుంబం వారే ఢిల్లిలోని టెన్‌జన్‌పత్ నుండి పాలన సాగిస్తారు అని విమర్శించారు. విలేకరుల సమావేశంలో మాజీ యంపి ఎపి జితేందర్ రెడ్డి, బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లిలో అక్రమ మద్యం పట్టివేత
## - ఎస్‌డిటిఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది ఎస్ డి టి ఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్, ఎక్సైజ్ ఎస్సై అరుణ లు అందించిన వివరాలు ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ ఫయాసుద్దీన్ ఆదేశం మేరకు తెల్కపల్లి ఎక్సైజ్ శాఖ పరిధిలోని ఉప్పునుంతల మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన 15 కాటన్ల మద్యం 750 ఐబి ఫుల్ బాటిళ్లు,129 ఐబి క్వార్టర్ బాటిల్ లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి టి ఎఫ్ ఎక్సైజ్ సీఐ పరమేశ్వర్ గౌడ్ తో పాటు ఎక్సైజ్ ఎస్ఐ అరుణ కానిస్టేబుల్ లు రాఘవేందర్ రవీందర్ గౌడ్ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి
## నివాళులర్పించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిరుధ్ రెడ్డి



**నవాబ్పేట మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 100 శాతం అక్షరాస్యత సాధించే దిశగా కార్యచరణ రూపొందిస్తాము అని కాంగ్రెస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ అభ్యర్థి అనిరుధ్ రెడ్డి అన్నారు. నవాబ్పేట మండలం పరిధిలోని కేశవరావు పల్లి గ్రామంలో బహుజన నాయకుడు పండుగ సాయన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేశవరావుపల్లి గ్రామంలో పర్యటించిన సందర్భంగా మార్పు కోసం అభివృద్ధి కోసం తనకు ఓటు వేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను ప్రజలకు అందుబాటులో ఉంటూ అమలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.అధిస్టానం సూచించిన విధంగా నియోజకవర్గంలో తన సొంత నిధులతో మరో ఆరు గ్యారంటీలను ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి తో పని చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛందమా ? రాజకీయ పెట్టుబడా ?

(మొదటిపేజీ తరువాయి)

నిబంధనల మేరకు నిర్వహించవలసిన ట్రస్టు సేవలను రాజకీయ పెట్టుబడిగా మార్చుకుం టున్నారన్న విషయం స్పష్టమవుతుందన్న భావన సర్వత్రా వ్యక్త మవుతున్నది.

***ఎందుకో ఈ అసహనం ?..*** ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డితన ఎన్నికల ప్రచారంలో భాగంగా చేస్తున్న ప్రసంగాలు, హెచ్చరికలు దుర్భాషలు తాజారాజకీయ పరిస్థితితుల్లో ప్రజల్లోకి ఎలాంటి సంకేతాలు వెలుడుతున్నాయన్న విషయంపై కూడా రాజకీయ వర్గాల్లో ఆసక్తి కరచర్చ కొనసాగుతుంది. చాలా కాలం క్రితమే ఆయన అభ్యర్థిత్వానికి ఎలాంటిపోట లేదన్న విషయం స్పష్టమైంది. అప్పటినుండే ఆయన ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాల పేరిట వివిధపేర్లతో గ్రామాల్లో పర్యటనలు చేస్తూవస్తున్నారు. గ్రామాలలో ప్రజలనుండి వచ్చే సానుకూల ప్రతికూల స్పందనలు

- ఆయనతోపాటు రాజకీయ వర్గాలకు సైతం కొంత క్లారిటీ వచ్చినట్లు భావిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత తెల్కపల్లి మండలం లోని బొప్పల్లిలో ఆయన కాంగ్రెస్ కార్యకర్తలను కాల్చివేస్తానంటూ బెదిరించడం దూషించడం ఆయనలోని అసహనాన్ని వెల్లడించింది. ఇది ఆయన అహంభావానికి ఆయనపట్ల ప్రజల్లో వ్యతిరేకత వల్ల వచ్చిన ఫ్రస్టేషన్ నిదర్శనమన్న భావన కూడా వ్యక్త మయింది. ఆతర్వాత వరసగా తాడూరు, తిమ్మాజిపేట, బిజినేపల్లి మండలాలలో జరిగిన యాత్రలో ఎమ్మెల్యేను ప్రజలు, విపక్షాలు అభివృద్ధి ఇతర అంశాలపై ప్రశ్నించడం పోలీసులచేత వారిని కొట్టించడం, వేదించడం, విపక్షాలపట్ల దూషణల పర్వం కొనసాగిం చడంతో ఘర్షణలకు దారి తీయడం జరిగింది. ఈ సంఘటల వల్ల ఓటర్లు భయపడి సానుకూలంగా మారారా లేక ఏంటీ అహంభావం ఏంటీ దురుసు తనం అన్న భావన ఏర్పడి వ్యతిరేకత వచ్చిందా అన్న చర్చకూడా కొనసాగుతంది.

***ఆశ నిరాశల మధ్య..*** ఒకవైపు బెదిరింపులు మరోవైపు దూషణలతో కొనసాగుతున్న ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రచారంలో మరోకోణం కూడా వెలుగుచూస్తున్నదంటున్నారు. ఎమ్మెల్యే మర్రి ఆయన సతీమణి జమునలు మాట్లాడుతున్న మాటలు చేస్తున్న ప్రసంగాలు సెలబరెటరీలు యాంకర్లతో ఇస్తున్న ఇంటర్వ్యూలలో ఆశనిరాశలు వేదాంత ధోరణి స్పష్టంగా కనిపిస్తున్నాయంటున్నారు. కొన్ని గ్రామాలలో తమకు ఇచ్చిన హామీలపై ప్రజలునిలదీసినప్పుడు జరిగిదేదో జరిగింది ఇక ముందు అలా జరగదంటూ చెప్పడంతో పాటు అహంభావం హెచ్చరికలు చేసిన నోటితోనే ఆర్ధ్రత కలిగించే మాటల జల్లులుకూడా పిస్తున్నారని అంటున్నారు. తమ చర్మం ఒలిచి చెప్పులు కుట్టిస్తామని, సంపాదించిన ఆస్థి అంతా తమ పిల్లకు కూడా ఇవ్వకుండా పేదలకు ఇండ్లు కట్టిస్తామని ఇంకా ఇలాంటి డైలాగులు ఎన్నో చెపుతుండటంకూడా చర్చనీయాంశంగా మారింది. ఇది ఎన్నికల్లో విజయం పట్లవారిలోని భయాన్ని స్పష్టం చేస్తుందన్న భావనకూడా వ్యక్త మవుతున్నది.

- దుకాణాలలో పనిచేసే వారిని తమకు ప్రజా బలం ఎంతో ఉందనిచెప్పుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి మర్రిజనార్ధన్‌రెడ్డి తన ఎన్నికల ప్రచారానికి తమ వస్త్ర దుకాణాల్లో పనిచేసే వారిని వినియోగిస్తుండటం కూడా పరిస్థితిని స్పష్టం చేస్తున్నది. దాదాపు వెయ్యిమంది దాకా దుకాణాలలో పనిచేసే ఇతరప్రాంతాల వారినినాగర్‌కర్నూల్‌కు తీసుకు వచ్చి పార్టీకార్యాలయంలో ఉంచి గ్రామాల్లో ప్రచారానికి తిప్పుతున్నారని వారంతా ఎమ్మెల్యేకు ఓటు వేయకపోతే పథకాలన్ని రద్దవుతాయంటూ ఇంటింటి ప్రచారం చేస్తున్నారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అసలు నియోజకవర్గంలో ప్రజా బలం నేతల బలం ఉన్ననేత ఇతరప్రాంతాల వారిని తీసుకువచ్చి ప్రచారం చేయించడం అంటే ఇక్కడ ఉన్నవారిపై నమ్మకం లేకనాలేదా ఇక్కడి ప్రజలు సరైన రీతిలో స్పందించడంలేదన్న ప్రశ్న కూడా సర్వత్రా వ్యక్త మవుతున్నది.

## అర్ధరాత్రి మద్యం తరలింపు

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలకునికి ఫిర్యాదు వెల్లడంతో జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనఖీ చేసినప్పటికి అది కూడా రహస్యంగా నిర్వహించి అసంపూర్తిగా సమాచారం ఇచ్చారు.

***భారీ ఎత్తున మద్యం తరలింపు..*** బిఆర్ఎస్ కౌన్సిలర్ పేరున ఉన్న మోతివైన్స్ నుండి శుక్రవారంఅర్ధ రాత్రి దాటిన తర్వాత నిబంధనలకు వ్యతిరేకంగా దుకాణంతెరిచి బిఆర్ఎస్ అభ్యర్థి స్టిక్కర్లు ఉన్న ఆటోలు బోలేరో వాహనాలు, జీపులలో భారీ ఎత్తున మద్యాన్ని తరలించారు. ఇదే క్రమంలో నాగర్‌కర్నూల్ నుండి అచ్చంపేట వెల్లే ప్రధానరహదారిలో ఉన్న మరో మద్యం దుకాణం నుండి కూడా భారీ మొత్తంలో మద్యాన్ని తరలించినట్లు తెల్సింది. ఐతే మోతి వైన్స్ నుండి మద్యం తరులుతున్న విషయాన్ని 100కుడయల్ చేయగా స్పం దించలేదు. నేరుగా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌నుండి దాదాపు ఒక గంట తర్వాత మద్యం తరలిస్తున్న వాహనాలు వెల్లిపోయిన తర్వాత తాపీగా వచ్చివెళ్లడం అధికారుల పనితీరుపట్ల అనుమానాలు రేకెత్తిస్తున్నాయని పలువురు విమర్శిస్తున్నారు.

***పరిశీలకుడి జోక్యంతో..*** అక్రమంగా అర్ధరాత్రివేళ దుకాణంనుండి మద్యం తరలిస్తున్నవిషయం సోషల్ మీడియాద్వారా ఎన్నికల పరిశీలకుడికి చేరడంతో స్పందించిన ఆయన దీనిపై వెంటనే విచారణ జరిపి చర్యలుతీసుకోవాలని దుకాణాన్నిసీజ్ చేయడంతోపాటు తరలించినమద్యాన్ని రికవరీ చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో నాగర్‌కర్నూల్ ఎక్సైజ్ అధికారులు కలెక్టర్‌కు ఇచ్చిన నివేదిక మేరకు ఓప్రకటన వెలువడింది. మద్యందుకాణం తనఖీలో ఏంగుర్తించారన్న విషయాన్ని స్పష్టం చేయకుండా తనఖీకి సంబందిచి ఫోటోలు పాల్గొన్న అధికారుల పేర్లు లేకుండా మొక్కుబడిగా తాజావిషయాన్ని క్లుప్తంగా ఇవ్వడమేగాక జిల్లాలో కొంతకాలంగా పట్టుకున్న పాత చరిత్ర మొత్తాన్ని ఈ సమచారంలో పెట్టి అసలు విషయాన్ని గజిబిజి చేశారు. పైగా జిల్లాలోని ఇతర ప్రాంతాలలో పట్టుకున్న ఫైల్ ఫోటోలను జతపర్చారు. ఈ అసంపూర్తి సమాచారంపై జిల్లా అదికారులు వివరాలు కోరగా ఉదయం సీల్ చేసిన దుకాణంముందు ఓ ఎస్ఐ, కానిస్టబుల్ తాళాలు పట్టుకుని ఫోటోలు దిగి పెట్టడం ఇక్కడి ఎక్సైజ్ అదికారుల దోబూచులాటలు స్పష్టంచేస్తున్నాయి. తనఖీ చేసిన అధికారులు స్పాట్‌పైనే ఎందుకు ఫోటో, వీడియో చిత్రీకరణ చేయలేకపోయారన్న ప్రశ్నఉదయిస్తున్నది. మద్యం దుకాణా దారులు అదికార పార్టీవారితో ఎక్సైజ్ అధికారులుకుమ్మకయ్యారన్న ఆరోపణలు వస్తున్నాయి .

***104 కాటన్ల మద్యం తేడాలు..*** కాగా ఉదయం విచారణజరిపి స్పష్టమైన సమాచారం ఇవ్వని ఎక్సైజ్ అదికారులుతిరిగి మొక్కుబడిగా సాయంత్రం జిల్లా సమాచార శాఖ ద్వారా మరో క్లుప్త ప్రకటన విడుదల చేశారు. సీజ్ చేసిన సమయంలో 24కాటన్లమద్యం దుకాణంలో ఉందని లెక్కల్లో 104కాటన్ల మద్యంతేడా ఉన్నట్లు గమనించినట్లు ఎక్సైజ్ సిఐ ఏడుకొండలుచెప్పినట్లుఆ అదికారిక ప్రకటనలో పేర్కొన్నారు. ఉన్న మద్యం ఏబ్రాండ్, ఎంత ఎంఎల్ బాటిల్స్, తేడాలున్న మద్యం బాటిల్స్ వివరాలు ఇందులో పేర్కొనకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది.

## నా గెలుపు నాది కాదు.. శ్రమజీవులది

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి మాట, ప్రతి పని రేపటి భవిష్యత్తు, బతుకు దెరువు కోసమేనన్నారు. కాలువలు తవ్వించి నియోజకవర్గానికి సాగునీళ్లు తీసుకుని వచ్చానని ఆయన చెప్పారు. రేపటి భవిష్యత్తు మొత్తం వ్యవసాయం రంగం మీదనే ఆధారపడి ఉంటుందన్నారు.ముందు చూపుతో వ్యవసాయ ఆదారిత పరిశ్రమలు ఏర్పాటుకు శ్రీకారం చుట్టామని ఆయనచెప్పారు. రైతుల పొలాలకు వెళ్లేందుకు కూడా బాటలు వేయడం జరిగిందన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యే గా గెలిపిస్తే సిఎం కెసిఆర్ నన్ను వ్యవసాయ శాఖ మంత్రిని చేయడంతో కష్టపడి పనిచేసి వ్యవసాయానికి వన్నె తెచ్చి వనపర్తి పేరును నిలబెట్టానని ఆయన చెప్పారు. ప్రజలకు, రైతులకు మంచి జరగాలి అనుకున్నవారందరు మన వెంబడి ఉన్నారన్నారు. అర్దకు అమురుతుందని అనుకున్న వాళ్లు పక్కకు వెళ్లారన్నారు. వాళ్ల గురించి మనకు అవసరం లేదని మంత్రి చెప్పారు. తెలంగాణ ప్రభుత్వంలో సంక్షేమ పథకం అందని ఇల్లు లేదన్నారు. ఎట్లా చేస్తున్నారో, ఎట్లా ఇస్తున్నారో తెలియదు కానీ 24 గంటలు ఉచిత కరెంట్ ను సిఎం కేసిఆర్ ఇస్తున్నారని రైతులు చెప్పారన్నారు. కాంగ్రెస్ వాళ్లు వాళ్ల హయాంలో రైతులకు ప్రజలకు కరెంట్ కష్టాలు మాత్రమే ఇచ్చారన్నారు. భవిష్యత్తు లో కూడా కాంగ్రెస్ వస్తే రాష్ట్రం పరిస్థితి, ప్రజల జీవితాల పరిస్థితి ఆగం అవుతుందని మంత్రి వెల్లడించారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న వాళ్లందరికీ రైతు బీమా తరహాలో వాళ్లకు కెసిఆర్ భీమాను అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ ను నమ్ముకుంటే కష్ట కాలం తప్ప ఒరిగేది ఏమి లేదన్నారు. సాగునీళ్లు ఇవ్వడం వల్ల రాష్టంలో 2.5 కోట్ల మందికి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఉపాధి దొరుకుతుందని ఆయన చెప్పారు. 10 సంవత్సరాల కాంగ్రెస్ హయాంలో 24 వేల ఉద్యోగాలు ఇచ్చారని, 9 ఏండ్ల కాలంలో 1లక్ష 62 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. వాళ్ల హయాంలో 3.30 లక్షల మందికి కంప్యూటర్ ఉద్యోగాలు, మన ప్రభుత్వం హయాంలో 6.30 లక్షల కంప్యూటర్ ఉద్యోగాలు వచ్చినాయని, ఉద్యోగాలు ఇచ్చేది మేమే అన్నారు. ఎన్నికల సమయంలో రైతుబందు వేస్తే కెసిఆర్ కు ఓట్లు పడుతాయ ని కాంగ్రెస్ వాళ్లు లెటర్లు పెట్టారని, ఎన్నికలకు రైతు బంధు కు సంబంధం లేదని రైతులకు ఇబ్బందులు అవుతాయాని వివరణలు పెడితె స్పందించిన ఈసి రైతుబంధు ను వేయడానికి అనుమతులు వచ్చాయ న్నారు. ఏమవుతుందని 23 ఏండ్ల కింద తెలంగాణ జెండా పట్టుకుని తిరిగిన నేను ఎమ్మెల్యే, మంత్రిని అయితానని జెండా పట్టలేదన్నారు. రైతుల కష్టాలను చూసి జెండా పట్టుకుని తిరిగిన అందరి సహకారంతో రాష్ట్రాన్ని సాధించుకు న్నామన్నారు. 56 సంవత్సరాలు ఆంధ్ర పాలనను చూసినామని, 9 ఏండ్ల నుంచి కృష్ణనది నీటి వాటా తేలలేదన్నారు. ఈ విషయం పై కేంద్రం ఇంత వరకు ఏమి మాట్లాడలేదన్నారు. కాంగ్రెస్ వాళ్లు కూడా ఒక్క మాట మాట్లాడలేదన్నారు. మన బీఆర్ఎస్ ఎంపీ లు మాత్రమే మాట్లాడుతున్నారని ఆయన చెప్పారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ను మూడు సంవత్సరాలల్లో పూర్తి అయ్యేది, కానీ పని జరుగకుండా 1000 కోట్ల జరిమానాతో కోర్టులో కేసు వేశారన్నారు. అయినా మొండిగా పని చేసి 7.5 సంవత్సరాలలో పాలమూర్ రంగారెడ్డి పనులు పూర్తి చేశామన్నారు. 1కోటి 10 లక్షల ఎకరాల్లో యాసంగి, రబి సీజన్ లో వరి పంటను పండిస్తూ దేశానికి అన్నం పెట్టె పరిస్థితి కి వచ్చామని ఆయన చెప్పారు. రైతులు అప్పుల పాలు కావద్దు అని తెలంగాణ ప్రభుత్వం అలోచించి రైతుబంధు ఇస్తుందని, కాంగ్రెస్ వాళ్లు మాత్రం రైతులు అప్పులపాలు కావాలని చూస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తగా 1 కోటి 37 లక్షల భూమి 5 ఎకరాల లోపు ఉన్నవారు, 5 ఎకరాల లోపు ఉన్నవాళ్లకు బ్యాంక్ వాళ్లు రెండు లక్షల లోన్ ఇస్తారా ఇవ్వరు కదా అప్పు ఇవ్వనప్పుడు రుణమాఫీ ఎట్లా చేస్తారన్నారు. అదే విధంగా మదిగట్ల గ్రామంలో బిజెపి పార్టీ నుండి 10 మంది నాయకులు మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి వెంట జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, నాయకుడు నాగం తిరుపతి రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూడోసారి అధికారం బీఆరెస్ పార్టీ దక్కించుకుంటుంది - బీఆరెస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సిములు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మూడోసారి బీఆరెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నట్లు నవాబ్ పేట మండల బీఆరెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు తెలిపారు.నవాబుపేట మండల పరిధిలోని కోళ్ళగుట్ట తాండా లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.వచ్చే ఎన్నికల్లో ఎంఎల్ఏ లక్ష్మారెడ్డి గెలుపు కోసం తమ వంతు కృషి చేయాలని తాండా వాసులను కోరారు.మూడో సారి బీఆరెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన సూచించారు.సర్వేలన్ని బీఆరెస్ పార్టీ వైపు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవిందర్ రెడ్డి తాండా వాసులు లక్ష్మణ్ నాయక్ తులసీ రాం నాయక్ చందు నాయక్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 1 3 % ｄ 1 5 ｄ % 2 2 వార్డులలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో దూకుడు పెంచారు. శనివారం పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ భోజిరెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ చేసిన సంక్షేమ పథకాలను వివరించారు, ఈవీఎం ప్యాడ్ నమూనాను ప్రజలకు చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలన్నారు, ఐదేళ్ల కు ఒకసారి కనిపించే కాంగ్రెస్, బిజెపి నాయకులకు ఓటుతోనే తగిన బుద్ధి చెప్పాలన్నారు, కల్వకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగేష్ గౌడ్, అజీజ్, యాదయ్య, షకీల్, శ్రీనివాస్, వెంకటేష్, మధు, సాదిక్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చట్టాలపై ఆవహన కలిగి ఉండాలి - న్యాయమూర్తి అతిరోఖ్ క్రిష్టియన్




**గద్వాల మేజర్ న్యూస్:** విద్యార్థులు చట్టాల పట్ల అవదాహన కలిగి ఉండాలని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి అనిరోజ్ క్రిష్టియన్ అన్నారు. ఖాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పిజి కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అనిరోజ్ క్రిష్షియన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు భారత రాజ్యాంగం గురించి తెలుసుకోవాలని, చట్టాలు, వాటి ఉపయోగాలు, ప్రాథమిక హక్కులు, పౌరుల బాధ్యతలు, వివిధ చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. 14 సంవత్సరాల్లోపు పిల్లలు ఎక్కడైనా పనులు చేస్తున్నట్లు కనిపిస్తే వారి సమాచారాన్ని జిల్లా న్యాయసేవాధికార కార్యాలయంలో ఇవ్వాలని ఆమె కోరారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడవద్దని ఆలా చేస్తే.. కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా కళాశాలలోని హాస్టల్ భవనాన్ని, భోజన శాలను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, న్యాయవాదులు సోమశేఖర్, బి. ప్రభాకర్, లక్ష్మిన్న, డీఎల్ఎస్ఏ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం : ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ సతీమణి కవిత

**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం శనివారం నాడు సౌల తండా., బొలోని తండా వీర్య నాయక్ తండా.మరియు కోయిల్ సాగర్ గ్రామంలో .కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలతో కలిసి గడప గడపకు ప్రచారంలో భాగంగా గడప, గడపకు పర్యటించి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి జిఎంఆర్ గారిని గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించరు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.. జి. మధుసూదన్ రెడ్డి సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పోలింగ్ బూతులలో ఏర్పాట్లపై గదలను పరిశీలించిన కమిషనర్



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** శాసనసభ ఎన్నికల సందర్భంగా అలంపూర్ మున్సిపాలిటీలోని పోలింగ్ బూతులలో ఏర్పాట్లపై అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య పరిశీలించారు. శనివారం ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అల్లంపూర్ మున్సిపాలిటీలో ఐదు సెంటర్లను ఏర్పాటు చేశారు. జడ్పీహెచ్ఎస్ హరిజనవాడ పాఠశాలలో పోలింగ్ స్టేషన్ నెంబర్లు 272, 273, ప్రభుత్వ బాలుర జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 274, 275, ఈమాపురం గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో 276, ప్రభుత్వ జూనియర్ కాలేజీలోని 278 ,279, 280, ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 281, 282, బూతులను ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. ఈ బూతులలో ఫ్యాన్లు ,బెంచీలు ,పరిశు భ్రత లైట్స్ ,త్రాగునీటి వసతి ,తదితర ఏర్పాట్లను చేయడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈనెల 30వ తేదీ శాసనసభ ఎన్నికలు జరుగుతున్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పోలింగ్ బూత్ లో ఓట్లు వేసే ఓటర్లకు విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లను చేయడం జరుగుతుందని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ రామకృష్ణ ,ఎలక్ట్రిషన్ అబ్దుల్ మజీద్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

### Format C-1
### DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon 'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate: **KASIREDDY NARAYAN REDDY H.No. 3-21, Khanapur Villiage, Thalakondapalli Mandal, Ranga Reddy District – 509321,Telangana**

Name of Political Party: **INDIAN NATIONAL CONGRESS**

Name of Election: **LEGISLATIVE ASSEMBLY**

*Name of Constituency: **83 - KALWAKURTHY**

**I KASIREDDY NARAYAN REDDY,** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

**(A) Pending Criminal Cases**

| Sl. No. | Name of Court | Case No. & Dated | Status of case(s) | Section(s)of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | XXIV Addl. Metropolitan Magistrate, Rachakonda | Filed a final report before the Hon'ble Metropolitan Session Court for Trails of SCs & STs Cases cum VII additional District & Sessions Judge Cyberabad. | Pending | 420 r/w, 34 IPC. Sec.3(1) (r) (s) SC ST POA Act, 2015. Allegation of cheating and abusing on the name of cast. However, the result given as false in final report vide No.66/C1/RK/2021, dated 28.05.2021. C.A.No.11779 of 2021 |

**(B) Details about cases of conviction for criminal offences**

| Sl. No. | Name of Court & date(s) of order(s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment Imposed |
|---|---|---|---|
| | Not Applicable | Not Applicable | Not Applicable |

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

Sd/- **KASIREDDY NARAYAN REDDY**
(83) - KALWAKURTHY. (INC) Candidate.

### Format C-7

**(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)**

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates.

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) no. 2192 of 2018 in WP(C) no. 536 of 2011).

Name of Political Party : **BAHUJAN SAMAJ PARTY**
Name of the Election : **Telangana State Legislative Assembly**
Name of State/UT : **TELANGANA**
(1) Name of the Constituency : **076-Devarakadra Assembly Constituency**
Name of the Candidate : **BASIREDDY SANTHOSH REDDY**

| Sl No. | | | |
|---|---|---|---|
| 1 | **Criminal antecedents** | | |
| | a. | Nature of the offences | Criminal Offence |
| | b. | Case No.1 | FIR.No:64/2020 Chinna Chinthakunta Police Station |
| | | Case No.2 | FIR.No:76/2023Chinna Chinthakunta Police Station |
| | c. | Name of the Court | Not Applicable |
| | d. | Whether charges have been framed or not (Yes/No) | Yes |
| | e. | Date of conviction, if any | Not Applicable |
| | f. | Details of punishment undergone, if any | Not Applicable |
| | g. | Any other information required to be given | Not Applicable |
| 2 | The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability"at the polls | | All the cases are politically foisted cases. He has good reputation in Society and fighting for upliftment of poor people. |
| 3 | Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words) | | This Candidate is well educated |

**2) Name of the Constituency -076 Devarakadra Assembly Constituency**
**Name of the Candidate -BASIREDDY SANTHOSH REDDY**

• In the case of election to Council of States or States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

**Sd/-**
Signature of office bearer of the Political Party
Name and Designation: **Sridhar (National Treasurer)**

### ANNEXURE 43
### CHAPTER3, PARA-3.8
### FORMAT C-1
### (FOR CANDIDATE TO PUBLISH IN NEWS PAPER & T.V)

**Declaration about criminal cases:**

(As per judgment dated 25th Sep 2018 of Hon'ble Supreme Cort in W.P. (Civil) No. 536 of 2011 (Public interest foundation and ORS v/s Union of India and ANR)

**NAME AND ADDRESS OF THE CANDIDATE: JAGANATH REDDY VARKATAM S/O VARKATAM JAGPAL REDDY** age:-51years, R/o . H.No. 20-112, Jamedar Geri, Atmakur town and mandal Wanaparthy district Telangana State. 509131

**NAME OF THE POLITICAL PARTY: BAHUJAN SAMAJ PARTY (BSP)**

**NAME OF THE ELECTION:** General Election to the Telangana State Legislative Assembly-2023

**NAME OF THE CONSTITUENCY: 77-MAKTHAL**

I, Varkatam Jaganath Reddy a candidate for the above mention elections, declare for public information, the following details about my criminal and antecedents.

| S. N. | Name of the Court | Case No. and dated | Section (s) Acts Concerned and brief description of offence(S) |
|---|---|---|---|
| 1. | Summons not yet served from court and also not received. | Crime No. 113 of 2023 P.S. Utkoor | 504, 505 (2) r/w 109 I.P.C |
| 2. | Summons not yet served from court and also not received. | Crime No. 127 of 2023 P.S. Atmakur. | Section 188, 171-B, 171-E 171-F 171-H I.P.C and 123 R.P. |

**Details about cases of conviction for criminal offences**

| S.N. | Name of the court & Date (S) of order (S) | Description of offence (S) & Punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1. | -Nil- | -Nil- | -Nil- |

Note: The Candidate was not convicted in any criminal case.

**VARKATAM JAGANATH REDDY**

## మున్నూరు రమేష్‌ను పరామర్శించిన సుదర్శన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కందూరు రమేష్ కొన్ని రోజుల క్రితం కింద పడి వెన్నెముక దెబ్బ తినడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి శనివారం పరామర్శించి ఆరోగ్య పరిస్తితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి , రవీందర్ పాల్గొన్నారు.

## నేడు దేవరకద్రకు రేవంత్ రెడ్డి రాక



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోనీ ఆదివారం నాడు బాలుర పాఠశాల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే విజయభేరి సభను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు అంజన్ కుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సభకు కాంగ్రెస్ పార్టీ పిసిసి చీఫ్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు నియోజకవర్గంలో నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మండల నాయకులు తెలిపారు. ఆనతరం.సభా ఏర్పాట్లను సిఐ రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు అరవింద్ కుమార్ రెడ్డి లు పరిశీలించారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ బి.జె.పి కోకన్వీనర్ జింకల.కృష్ణయ్య బి.అర్. యస్ పార్టీలో చేరిక



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో శనివారం బి.జె.పి పార్టీకి జి.కె రాజీనామా చేసి బి.అర్.యస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు బి.జె.పి జిల్లా మైనార్టీ అధ్యక్షులు కరీం కూడా పార్టీలో చేరారు. లోక్ నాథ్ రెడ్డి,మాజీ ఎం.పి.టి.సి వనజ. రాము, మాజీ వార్డు అధ్యక్షులు అడ్డాకుల శంకరయ్య ఆధ్వర్యములో ఆటో యూనియన్ కార్మికులు మేఘా రాజు, తిరుపతయ్య, స్వామి, నీలయ్,వసుతో పాటు 30మంది చేరారు. పేబ్బేర్ జనసేన కార్యదర్శి, పాతపల్లి గ్రామ జనసెన అధ్యక్షులు రవికుమార్, శివకుమార్, దస్తగిరి, లక్ష్మాన్న, ఆశన్న బి.అర్. యస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ ఉన్నారు.

## గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి కుటుంబ సభ్యుడే నిరంజన్ రెడ్డి : సింగిరెడ్డి వాసంతి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేశంపేట గ్రామంలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి శనివారం ఉదయం ఇంటింటికి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి నిరంజన్ రెడ్డి మీ కుటుంబ సభ్యులలో ఒకరని మీ సాధక బాధకాలు అన్ని టిర్చుతడని, రైతన్నలను ఆదుకునే ఇంటి పెద్ద కొడుకు అని, ఈ మండలంలో మరోసారి భారీ మెజార్టీతో మంత్రి నిరంజన్ రెడ్డిని గెలిపించాలని, మీరందరూ వారిని ఆశీర్వదించాలని వాసంతి కేశంపేట గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గ్రామస్తులను కోరారు. ప్రచారానికి ప్రతి ఇంటికి వెళ్లిన సింగిరెడ్డి వాసంతిని గ్రామ మహిళలు నుదుట కుంకుమ పెట్టి ఆప్యాయంగా పలకరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ సేనాపతి జడ్పిటిసి భీమన్న మండల పార్టీ అధ్యక్షులు రఘురామారావు, గ్రామ సర్పంచ్ గోపాలరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గానికి సీఈవోగా కాకుండా సేవకుడిగా పని చేస్తా

### - కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూచకుళ్ల రాజేష్ రెడ్డి



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ నియోజక వర్గ ఎమ్మెల్యేగా ఒకసారి అవకాశం ఇస్తే సేవకుడిలా పనిచేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపూర్, బిజినేపల్లి, పాలెం గ్రామాల్లో శనివారం ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు లేని వారిని గుర్తించి ప్రతి ఒక్కరి ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ప్రతి మహిళకు నెల నెల రూ.3 వేల ఆర్థిక సాయం. భూమి లేని పేదలకు ఎడాదికి రూ.12 వేలు, రూ.4 వేల నిరుద్యోగ భృతి, రూ5 వందలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాని గాలికి వదిలేసి ప్రజాధనాని అందినకాడికి దోచుకున్నారని విమర్శించారు. అవినీతిపరుల పాలనకు చరమగీతం పాడాలంటే ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మా తండ్రి ఎవే డ్రి ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి 40 ఏండ్ల రాజకీయ జీవితంలో మచ్చలేని నాయకుడిగా ప్రజాభిమానం గా చూరగొన్నాడో ఆయన అడుగు ఆయన అడుగు జాడల్లోనే నడుస్తూ ప్రజా సేవకు అంకితమయ్యేందుకే రాజకీయాల్లోకి వచ్చినట్లు పేర్కొన్నారు. ఆనాపూర్ గ్రామ నాయకులు వ సస్కూరి బంగారయ్య, దారెడ్డి హనుమంత్ రెడ్డి, జగ్గని రామకృష్ణ, రామన్ గౌడ్, మండల నాయకులు సహాసన్ రెడ్డి, తిరుపతయ్య, మలిశెట్టి వెం కటస్వామి, అమృత్ రెడ్డి, మిద్దె రాములు, సల్కేర్పేట ఎంపీటీసీ ఆంజనేయులు, వెంకటేష్ గౌడ్, ఎండీ పాష, నసీర్, తదితరులు ఉన్నారు.

## తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన సదస్సు



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలోని కిరాణా అసోసియేషన్ భవనంలో వైద్య విజ్ఞాన సదస్సును తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం అధ్యక్షులు రూమళ్ళ సిద్రామేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వైద్య విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ న్యూరో కేర్ హాస్పిటల్ డాక్టర్ జి.వి.కె.ఆర్ గౌడ్, హాజరై వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తున్న ఆర్.యం.పీ వైద్యులు తమ వద్దకు వచ్చే రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేసి, రోగి పరిస్థితిని బట్టి మెరుగైన వైద్యం కోసం నిపుణులైన వైద్యుల వద్దకు రెఫర్ చేయాలని అన్నారు. వైద్య సేవకుల సంఘం అధ్యక్షులు రూమళ్ళ సిద్రామేశ్వర్, మాట్లాడుతూ గ్రామాల్లో పేద ప్రజలకు ఆర్.యం.పీ, పీ.యం.పీలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని విశిష్ట సేవలు అందిస్తున్న ఆర్.యం.పీ లను ప్రభుత్వం గుర్తించి తక్షణమే వాళ్లకు శిక్షణ ఇచ్చి ఫస్ట్ యాడ్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని అలాగే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు 50ఏళ్లు దాటిన ఆర్ఎంపీలకు పెన్షన్ సదుపాయం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలను అందించరాదన్నారు. ఈ సందర్భంగా డాక్టర్: జీవీకేఆర్ గౌడ్,తో పాటు న్యూరోహాస్పిటల్ పిఆర్ఓ నరేష్ గౌడ్ ను ఆర్.యం.పీ, పి.యం.పి వైద్యులు పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాధ్వార్ ఆశప్ప, మక్తల్ మండల అధ్యక్షులు ఎస్.చక్రధర్, నర్వ మండల అధ్యక్షులు నర్సన్ గౌడ్, ఆర్ఎంపీలు,లక్ష్మీపతి, ఎల్లారెడ్డి, రఘు, సోమశేఖర్,తిరుపతి, లింగారెడ్డి,రుకియా బేగం,ఆనంద్,రవి,ఆంజనేయులు, వెంకటేష్, నరసింహ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

### - యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేడు అయ్యసాగర్ లోని డీఎంకే ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా యువ సమ్మేళనాని నిర్వహించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని యువజన కాంగ్రెస్ కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజ్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ యువ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, పిసిసి మెంబర్ అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, హాజరవుతున్నట్లు తెలిపారు, కల్వకుర్తి మండలం లోని అన్ని గ్రామాల్లో ఉన్న యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు, ఈ సమావేశంలో జిల్లెల యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు శ్రీహరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## స్త్రీనిధి సిబ్బంది సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ కొల్లాపూర్ ఎమ్మెల్యేకు వినతిపత్రం



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** స్త్రీనిధి సిబ్బంది ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం లో మద్దతు తో పాటు, స్త్రీనిధి సంస్థ, సిబ్బంది అభివృద్ధికి సంబంధించి పలు అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శనివారం కొల్లాపూర్ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి కి స్త్రీనిధి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. పేద మహిళలు మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడి ఆర్థికంగా, సామాజికంగా నష్ట పోకూడదనే ఉద్దేశ్యంతో మహిళా సమాఖ్యల భాగస్వామ్యంతో, ప్రభుత్వ సహకారంతో స్త్రీనిధి పరపతి సమాఖ్య ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని మహిళలకు సకాలంలో రుణాలు అందించడంతో పటు, వారి జీవనోపాధుల ఏర్పాటు లో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి కాని క్షేత్ర స్థాయి సిబ్బంది పలు సమస్యలు ఎదుర్కొంటున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో మద్దతుతో పాటు సిబ్బందికి పే స్కేల్ వర్తింపు, మహిళా సిబ్బందికి కనీస సౌకర్యాల కల్పన, ఋణవితరణలో ఇతర వాణిజ్య బ్యాంకుల కంటే స్త్రీ నిధి మహిళా బ్యాంక్ సేవలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి, 100% రికవరి మెరుగుపరుచుటకు తగిన చర్యలు చేపట్టే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఇందుకు యం.ఎల్ఏ. బీరం హర్షవర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని సిబ్బంది సమస్యల పరిష్కారం లో తగిన మద్దతు తో పాటు సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని తెలిపినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## కసిరెడ్డిని గెలిపించాలని విస్తృతంగా ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం డివిజన్ పరిధిలోని తలకొండపల్లి మండలం వివిధ గ్రామ పంచాయతీలలో కసిరెడ్డి నారాయణరెడ్డి సతీమణి కసిరెడ్డి మాధవి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ 6 గ్యారంటీ లపై ప్రజలకు వివరిస్తూ మాట ఇస్తే పక్క అమలు చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు, ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలకు సూచించారు, బిఆర్ఎస్ ప్రభుత్వం లో పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు, కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద ప్రజలకు మేలు జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కి తమ ఓటు వేయాలని కసిరెడ్డి సతీమణి ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఓటు వేసి ఆశీర్వదించండి : తుడి మేఘారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్:** మీయొక్క అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మెగా రెడ్డి అన్నారు శనివారం గోపాల్పేట మండలంలో ఎన్నికల ప్రచారం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు అనేది చాలా విలువైన దని ఆలోచించి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు సేవకుడిగా పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద మొత్తంలో తరలి రావడం నా కెంతో సంతోషం కలిగించిందని ఆయన తెలిపారు మీ ఉత్సాహాన్ని చూస్తుంటే నేను కచ్చితంగా ఎమ్మెల్యేగా గెలుస్తానని ఆశలు కలుగుతున్నాయనిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తారని తెలిపారు ఆయన వెంట గోపాలపేట మండల ప్రజలు పెద్ద మొత్తంలో ఉన్నారు గోపాల్పేట బుద్ధారం ఏదుట్ల గ్రామాల్లో ప్రచారం చేశారు.

## తండ్రి గెలుపు కోసం కూతుర్ల ప్రచారం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ తన ముగ్గురు కూతుర్లు తండ్రి గెలుపు కోసం కల్వకుర్తి పట్టణంలోని చిరు వ్యాపారులని, దుకాణదారులను కలిసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ మద్దతుగా కారు గుర్తుకు ఓటు వెయ్యాలని అభ్యర్థించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం కల్పించాలని కోరారు, పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ తోనే సాధ్యమవుతుందని, కాంగ్రెస్, బిజెపి మాయ మాటలు నమ్మొద్దన్నారు, ఈనెల 30న జరిగే ఎన్నికల్లో జైపాల్ యాదవ్ కు అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, జైపాల్ యాదవ్ కూతుర్లు సంగీత శ్రీనివాస్ యాదవ్, జ్యోతి ప్రసాద్ యాదవ్, వాణి, మేనకోడలు మంజుల, మనవరాలు మమత, వినోద్ ,కౌన్సిలర్లు మంజుల మధు, యాదమ్మ శ్రీనివాస్ యాదవ్, సర్పంచులు సుశీల ఈశ్వరయ్య, పద్మా అంజి యాదవ్, మల్లీశ్వరి, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వట్టేపు కిషోర్,కృష్ణ , టి ఎల్ ఎఫ్ జ్యోతి,అంజలి, శారద, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గెలుపు కోసం ముమ్మరంగా బిఆర్ఎస్ ప్రచారం



**రేవల్లీ మేజర్న్యూస్:** మండల కేంద్రములో శనివారం రోజున అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం మండల బిఆర్ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు, మండల కేంద్రము లో ఉన్న ఇంటింటికి తిరిగి నమూనా ఈ వి ప్యానల్ పట్టుకొని ప్రజలకు కారు గుర్తు ఉన్న రెండవ నంబర్ ను నొక్కాలి అని చూపిస్తూ ప్రజలకు చెప్పారు, ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అయిన దంగట్ల శివరాం రెడ్డి, దంగాట్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ అబ్బాస్, కోపేషన్ మెంబర్ ఖాజా, తదితర గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం : మహిళలతో సర్పంచ్ స్వప్న కిషన్ రావు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మహిళలు, కార్యకర్తలతో, ప్రచారంలో భాగంగా గడపగడపకు పర్యటించి, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి. మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, కౌకుంట్ల మండల మహిళలు కార్యకర్తలు వార్డ్ నెంబర్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలి

### - జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేశ్ మిశ్రా




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్లు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకు సోమేష్ మిశ్రా చెప్పారు. శనివారం వనపర్తి ఐడిఓసి కార్యక్రమంలోని ప్రజా వాణి మందిరంలో ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న మైక్రో అబ్జర్వర్లుకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ కార్యక్రమంలో వనపర్తి సాధారణ ఎన్నికల పరిశీలకులు సోమేశ్ మిశ్రా వనపర్తి జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధి నిర్వహణ కోసం ఈసీఐ నిబంధనలకు అనుగుణంగా మైక్రో ఆబ్జర్వర్లను నియామకం చేశామన్నారు. ఎన్నికల విధులలో చేయవలసిన,చేయకూడని విధివిధానాలను మాస్టర్ ట్రేడర్లచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పోల్ డే రోజు ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరగడానికి మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమైనదని అన్నారు. వనపర్తి లోని అన్ని పోలింగ్ కేంద్రాలలో పిఓ, ఏపిఓల విధి నిర్వహణ, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సరళి పై పర్యవేక్షణ ఉండాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కార మార్గాలు చేపట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని నిలపెట్టేలా వనపర్తిలో నిబద్ధతతో నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రతి అధికారి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమూల్ పవర్ మైక్రో అబ్జర్వర్ల నోడల్ ఆఫీసర్, మాస్టర్ ట్రేట్నర్, మైక్రో అబ్జర్వర్ల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం చూసి అవకాశం కల్పించండి

### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం, చూసి మళ్లీ అవకాశం కల్పించండని కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ ప్రజలను కోరారు. నియోజవర్గ పరిధిలోని వెల్దండ మండలం లో వివిధ గ్రామ పంచాయతీలలో ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి విస్తృతంగా ప్రచారం చేశారు, ఆయా గ్రామాలకు చేరుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు ప్రజలు డప్పు సప్పులతో ఘనస్వాగతం పలికారు, ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, మళ్లీ బీఆర్ఎస్ కు అవకాశం కల్పిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి జరిగిందని ప్రజలకు సూచించారు, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కరువు కాటకాలతో ప్రజలు చివర ఇబ్బందులకు గురయ్యారున్నారు, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు, కాంగ్రెస్, బిజెపికి తప్పి ఓట్లేస్తే మళ్లీ ఇబ్బందులకు గురికాక తప్పదని సూచించారు, కన్నతండ్రిల్లా కడుపున పెట్టుకునే కెసిఆర్ కావాలో, ప్రజలను ఆగం చేసే కాంగ్రెస్ బిజెపి నాయకులు కావాలో ప్రజలే తెలుసుకోవాలన్నారు, బిఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు, అనంతరం ఫుడ్ కమిషన్ చైర్మన్ గోల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 70 సంవత్సరాల్లో చేయని అభివృద్ధి పది సంవత్సరాల్లో కెసిఆర్ చేసి చూపించారని ప్రజలకు సూచించారు, కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, హైట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ ను చేయాలని, అందుకు ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో వెలుగులు కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పేదల జీవితాల్లో వెలుగులు నింపాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శనివారం నియోజవర్గ పరిధిలోని కడ్తాల్ మండలం అల్మాస్‌పల్లి, పుల్లేరు బోర్డు తాండ, జమ్మలబావి తాండ, గొర్లకుంట తాండలలో పిసిసి సభ్యులు ఆయిల్ శ్రీనివాస్ గౌడ్, స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ 6 గ్యారంటీలపై ప్రజలకు వివరించారు, ముందుగా అక్కడికి వచ్చిన కసిరెడ్డికి ప్రజలు బ్రమరతం పడుతూ ఘన స్వాగతం పలికారు, కాంగ్రెస్ కు ఒక్క అవకాశం కల్పించాలన్నారు, నవంబర్ 30న చేతి గుర్తుకు ఓటు వేసి కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే కల్వకుర్తిని అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని ఓటర్లను అభ్యర్థించారు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ అరాచక పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు, నిరుద్యోగులు, యువతకు ఉపాధి కల్పించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు పేరిట ఆయా వర్గాలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. మాయ మాటలతో మోసం చేసిన బీఆర్ఎస్ ను చిత్తుగా ఓడించాలని సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షల కోసం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు, కాంగ్రెస్ కు ఓటు వేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని, కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల సంక్షేమం సాధ్యమన్నారు, ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు, కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజేయుడునీ భారీ మెజారిటీతో గెలిపిద్దాం -ఎమ్మెల్సీ చల్లా వెంకట్ రామిరెడ్డి



**అయిజ మేజర్ న్యూస్ :** ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ నేను బలపరిచిన ఆలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని,రైతుబంధు,రైతు భీమా, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు,ఒంటరి మహిళలకు,గీత,చేనేత కార్మికులకు పెన్షన్లు,పల్లే ప్రగతి,పట్టణ ప్రగతి, హరితహరం, లాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ తెలంగాణ అని, ఏకైక సీఎం కేసీఆర్ అని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ విజయుడునీ భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ కి బహుమతిగా ఇవ్వాలని తెలిపారు. అనంతరం యస్సి కాలనీ లో గల ఎంబి చర్చి లో కి వెళ్లిన విజయుడు పాస్టర్ తో పార్థన చెంచుకొన్నారు. పాస్టర్ వారి కొరకు ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపల్ చైర్మన్ దేవన్న మాజీ చైర్ పర్సన్ రాజేశ్వరి కౌన్సిలర్ నాగమ్మ మాజీ గ్రంథాల చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి తో పాటు కాలనీ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీఎత్తున పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తాం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 6 గ్యారంటీలు అభివృద్ధి చేస్తామని కౌకుంట్ల మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామాల అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లో 6 గ్యారంటీలు అమలు చేసి ,బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలి నరసింహులు, మండల ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, నరేష్, మరియు కౌకుంట్ల మండల కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల వైన్స్ నుండి అక్రమ మద్యం తరలింపు



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని వెంకటేశ్వర వైన్స్ నుండి రాత్రి సమయంలో అక్రమంగా గ్రామాలకు మద్యాన్ని తరలిస్తున్నారు. మంగళవారం నుండి శనివారం వరకు రాత్రి 11 నుండి 2 గంటల మధ్య మద్యాన్ని బొలెరో వాహనాలలో అక్రమంగా తరలిస్తున్నా ఎక్సైజ్ పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. అడ్డాకుల వైన్స్‌లో అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తూ రాత్రి సమయంలో దొంగచాటుగా అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఎక్సైజ్ పోలీసులు కనీసం తనిఖీలు చేయడం లేదు. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మద్యాన్ని గ్రామాలకు చేరవేస్తున్నారు. శుక్రవారం రాత్రి తరలిస్తుండగా పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఇప్పటికైనా ఎక్సైజ్ పోలీసులతో, సివిల్ పోలీసులు సైతం రాత్రి సమయంలో నిఘా ఏర్పాటు చేసి అక్రమ మద్యంను అరికట్టాలను ప్రజలు కోరుతున్నారు.

## డిగ్రీ కళాశాల తెలుగు లెక్చరర్‌కు గౌరవ డాక్టరేట్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా పనిచేస్తున్న కలగొని వెంకటేష్ కు తెలుగు విభాగము లో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ గ్రామానికి చెందిన కలగోని వెంకటేష్ గౌడ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి పీహెచ్డీ పట్టా అందుకన్నారు, వెంకటేష్ ఆధునిక సాహిత్యం -వృత్తి జీవన చిత్రణ అనే అంశంపై ఆచార్య సాగి కమలాకర శర్మ పర్యవేక్షణలో పరిశోధన చేశారు. కల్వకుర్తి శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఉపాధ్యాయ కళాశాలలో బిఎడ్ పూర్తి చేశారు. ఉపన్యాసకులు వెంకటేష్ కు డాక్టరేట్ రావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీపాద శార్వాణి,అధ్యాపకులు మల్లేష్ యాదవ్, బిఎడ్ కలశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మహమ్మద్,రాజశేఖర్ రెడ్డి, పూర్వ విద్యార్థులు దుబ్బ నాగేష్, గోపాల్, అశోక్ రెడ్డి, రాజు గౌడ్, హరిలాల్, తిరుపతి, రమేష్ చౌహాన్, మహేష్, కుమార అభినందనలు తెలిపారు.

## నీరటి చిన్న నరసమ్మ మృతి పట్ల : సిపిఎం సంతాపం



**పాలమూరు మేజర్‌న్యూస్:** టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కిష్టయ్య తల్లి మృతి సిపిఎం నాయకులు సంతాపం తెలిపారు. నీరటి చిన్న నరసమ్మ శనివారం ఉదయం కోస్గి మండల కేంద్రంలో వృద్ధప్యంతో మరణించింది. ఆమె భౌతికాయంపై సిపిఎం ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కిష్టయ్య ఉపాధ్యాయ నాయకులుగా ఎదిగాడని, సామాజిక ప్రజా ఉద్యమాల్లోనూ క్రియాశీలకంగా పాల్గొంటున్నారని అట్లాంటి కుమారుని పెంచి అభ్యుదయ సామాజిక ఉద్యమాలకు అందించిన చిన్న నరసమ్మకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ జిల్లా నాయకులు నల్లవెల్లి కురుమూర్తి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య కోస్గిలోని వారి సొంత గృహానికి వెళ్లి ఆమె భౌతికాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ఇబ్రహీంనగర్ గ్రామపంచాయతీలో ఉన్న రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐకెపి విఏ వో లు రాజు, చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వరి ధాన్యాన్ని పండించిన రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చేటప్పుడు 17శాతం తేమ ఉండాలని తెలియజేశారు. నాణ్యమైన ఏ వరి ధాన్యానికి క్వింటాలకు 2203 రూపాయల ధర ఉంటుందని తెలిపారు. కామన్ గ్రేడ్ వరి ధాన్యానికి క్వింటాలుకు 2,118 రూపాయల ధర ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ రైతు పటేల్ రమేష్, గ్రామ మహిళా సంఘం అధ్యక్షులు సుజాత ,లక్ష్మీ, రాధిక, రాధా తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు



**గద్వాల మేజర్ న్యూస్:** ఉన్నదే ఇద్దరు ఉపాధ్యాయులు.. ఆపై ఆలస్యం ఆలస్యం దింతో విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం గంటల తరబడి నిరీక్షణ. గద్వాల మండల పరిధిలోని వీరాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల రాకకోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. శనివారం వీరాపురం పాఠశాల ఉపాధ్యాయులు ఒకరు ఎన్నికల విధుల్లో వెళ్లగా.. మరొకరు.. పాఠశాల సమయానికి రాకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. విధిలేని పరిస్థితుల్లో పాఠశాల విద్యాకమిటి చర్మన్ వెంకటేష్ ను పిలిపించుకుని ప్రార్థన చేశారు. ఉపాధ్యాయులు ఆలస్యంగా రావడం పరిపాటిగా మారిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఆదరించండి ప్రగతి చూపిస్తాం -పతి కోసం సతి ప్రచారం



**మానవపాడు మేజర్ న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తన భర్త సంపత్ కుమార్ ను గెలిపిస్తే అలంపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆయన సతీమణి మహాలక్ష్మి ప్రజలను కోరారు.శనివారం మండల పరిధిలోని బొంకూరు గ్రామంలో ఆమె కార్యకర్తలతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ,సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు నాగశిరోమణి శాంతి,పాముల మద్దిలేటి, సురేంద్ర, రుక్మత్ భాష, రాముడు, ఆంజనేయులు, డేవిడ్, రాంబాబు, వేణు, మహేష్, రాజేష్, జమ్మన్న, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు విజయవంతం చేయండి



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకద్ర బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్లో ఆదివారము ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ సభకు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి విచ్చేయుచున్నారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం మరియు కౌకుంట్ల మండల ప్రజలు, మహిళలు, యువకులు, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు



**మానవపాడు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోకులపాడు ,మద్దూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు,సుజాత, లక్ష్మీ దేవి తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు శనివారం శాంతినగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నరసింహులు, ఎల్ఐసి నరసింహ, ఈశ్వర్, రాముడు పాల్గొన్నారు.

## బిజెపితోనే తెలంగాణ రాష్ట్ర0 అభివృద్ధి సాధ్యం - బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ చోగ్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** బిజెపి తోనే తెలంగాణ. రాష్ట్రం అభవృద్ధి సాధ్యం అని బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి.తరుణ్ చూగ్ అన్నారు.మండల కేంద్రంలోని శనివారం నాడు స్థానిక మహబూబ్నగర్ పార్లమెంటు కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర0 లో కుటుంబ పలనా కొనసాగుతుంది అని. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాధ్యం అవుతుందని వారు అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు ఎవరు లేరని. రానున్న రోజుల్లో బిజెపి పార్టీ జెండానే ఎగురవేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కే ఎల్ న్ రాజు నంగి దేవేందర్ నారాయణరెడ్డి రమేష్ వెంకటేష్. బిజెపి మండల కార్యకర్తలు.నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కండువా కప్పుకున్న మాజీ ఎమ్మెల్యే కూతురు




**అల్లంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ మండలం లింగన్నవాయి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు డాక్టర్ నాగన్న కూతురు కే సత్యవతి శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ ఆమెకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరోగ్యానికి లను ప్రజలకు చాలా ఉపయోగపడతాయని అలాగే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కలలు నెరవేర్చాలని సంకల్పంతో కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే సత్యవతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ మాట్లాడుతూ అల్లంపూర్ నియోజకవర్గం పరిధిలోని ఉన్న ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై పార్టీలో భారీ ఎత్తున చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల రాము ఎంపీపీ బేగం గోకారి, మైనార్టీ మండల అధ్యక్షుడు షాలు, శేఖర్ నరసింహ ఎల్లన్న ధర్మరాజు రామకృష్ణ ఈశ్వరయ్య బాబు రవి ప్రకాష్ మధుబాబు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన ఎంపీపీ కొమ్ము మధు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొమ్ము మధు శనివారం బి ఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ కొమ్ము మధు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో కనీస గౌరవం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు ఏమున్నాయి అని కూడా ఎమ్మెల్యే అడగలేదని అందుకే బి ఆర్ఎస్ పార్టీని వీడినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డి లు తెలకపల్లి ఎంపీపీ కొమ్ము మధుకు కాంగ్రెస్ పార్టీ కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలకపల్లి జెడ్పిటిసి సుమిత్ర , తాడూరు జెడ్పిటిసి రోహిణి గట్టు నెల్లికుదురు ఎంపిటిసి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బండ పర్వతాలురెడ్డి మండల నాయకులు మనోహర్ రెడ్డి, సుఖ జీవన్ రెడ్డి, %ష% శ్రీనివాస్ రెడ్డివారణాసి శ్రీనివాసులు, జిలాని బాబా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## పియూలో ఎక్సిబిషన్ సేల్




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా పాలమూరు యూనివర్సిటీ లో శనివారం ఎంబీఏ విద్యార్థులు ఎగ్జిబిషన్ కమ్ సేల్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎగ్జిబిషన్ కమ్ సేల్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్, వీవీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కృష్ణయ్య, హాస్టల్ వార్డెన్ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, శ్రీ జానకి రామ్ సూపరింటెండెంట్, హెడ్ డాక్టర్ కే నాగ సుధ, శ్రీ జావీద్ ఖాన్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. అతను ఫుడ్ స్టాల్స్, గేమ్‌లు, చేతితో తయారు చేసిన వస్తువులు, పండ్లు, ఆఫర్‌లు, మొబైల్ మొదలైన అన్ని స్టాల్స్‌ను సందర్శించి, గేమ్ విజేతలకు బహుమతులు అందజేశారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె గిరిజా మంగతాయారు ప్రతి స్టాల్‌ను సందర్శించి, వ్యాపారం చేయడం యొక్క తయారీ మరియు ఉద్దేశ్యం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈవెంట్‌ను నిర్వహించడంలో విద్యార్థుల చిత్తశుద్ధితో కృషి చేసినందుకు రిజిస్ట్రార్ అభినందించారు. మరియు 300 మందికి పైగా సభ్యులు స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె ప్రవీణ మామ్, డాక్టర్ సబిత, డాక్టర్ పుష్పలత, డాక్టర్ బృంద, డాక్టర్ శివ కుమార్, జావీద్, డాక్టర్ అర్జున్ కుమార్, రంగప్ప, డాక్టర్ బషీర్, కరుణాకర్ రెడ్డి, ఈశ్వర్, డాక్టర్ రవికాంత్, డాక్టర్ సిలాస్, రవీందర్, సురేశ్, అధ్యాపకులు సందర్శించారు. స్టాల్స్‌లో విద్యార్థుల నుంచి వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థులు తమ లాభాలను త్వరలో అనాథ విద్యార్థులకు విరాళంగా అందజేస్తారని, కార్యాచరణ విద్యార్థులను ఎలా వ్యాపారం చేయాలో, ఆఫర్‌లు, ధరలను నిర్ణయించడం, చర్చలు, వ్యాపార కమ్యూనికేషన్ మరియు నిర్వహణ మెరుగుపడుతుందని హెడ్ డాక్టర్ కె నాగసుధ చెప్పారు.

## కుల,మత భేద భావాలు లేకుండా నా ఓటు వేస్తా

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** కుల, మత భేద భావాలు లేకుండా, ప్రలోభాలకు ఆశపడకుండా నా ఓటు ను తప్పకుండా వేస్తాను అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ప్రతిజ్ఞ చేయించారు. శనివారం ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను వివరిస్తూ నవంబర్ 30న వనపర్తి నియోజకవర్గంలోనీ ప్రతి ఓటరు తన ఓటును వినియోగించుకునే విధంగా ఒకరి నుండి పది మందికి అవగాహన ప్రచారం చేయాలని ఉద్యోగులను సూచించారు. గత ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 81 శాతం పోలింగ్ జరిగిందని, ఈసారి 90 శాతం మించే విధంగా ప్రతి ఒక్కరూ తన ఓటు ను వేయాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కుల మత జాతి భేదం చూడకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నచ్చిన వ్యక్తికీ ధైర్యంగా ఓటు వేసేందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని ఆకాంక్షించారు.

## దేవరకద్రలో మద్యం పట్టివేత



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శనివారం నాడు చౌదర్పల్లి గ్రామానికి చెందిన రాం భూపాల్ రెడ్డి అనే వ్యక్తి బోలోరా వాహనంలో 78 కటన్ల లో అక్రమంగా దేవరకద్ర నుండి తీసుకెళ్తున్నటువంటి మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

# జిల్లాలో 2619 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

### - జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు,వికలాంగులు ఆయా నియోజకవర్గాల్లో పోస్టల్ బ్యాలెట్ వినియోగంలో భాగంగా శనివారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో 14 మంది వృద్ధులు,19 మంది వికలాంగులు, అత్యవసర సేవల కు చెందిన 7 అచ్చంపేట లో 71 మంది వృద్ధులు, 51 మంది వికలాంగులు, అత్యవసర సేవలకు చెందిన 16 కొల్లాపూర్ లో 26 మంది వృద్ధులు,36 మంది వికలాంగులు అత్యవసర సేవలకు చెందిన 62 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 300 మంది హోమ్ ఓటింగ్ కు దరఖాస్తు చేసుకోగా శనివారం వరకు మొత్తం 240 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదేవిధంగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగంలో భాగంగా శనివారం వరకు నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో 650 మంది, అచ్చంపేట నియోజకవర్గ పరిధిలో 827 కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో 465 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకోగా జిల్లాలోని ఎన్నికల సిబ్బంది రాష్ట్రంలోని ఇతర జిల్లా నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ఎన్నికల సిబ్బంది 437 మంది ఉద్యోగస్తులు తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. హోం ఓటింగ్ ప్రక్రియ 26వ తేదీ వరకు ముగుస్తుందని, ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈనెల 28వ తేదీ వరకు వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. పోల్ సిబ్బంది నిర్ణీత కేంద్రాల్లో మాత్రమే ఓటు వేయాలన్నారు. ఇతర జిల్లాల నియోజకవర్గాల్లోని పోస్టల్ బ్యాలెట్లను కలెక్టరేట్లోలోని ఫెసిలిటీషియన్ సెంటర్లో నాగర్ కర్నూల్ జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల ఓటర్లు కలెక్టరేట్ తో పాటు ఆయా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లోనూ పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ఈ నెల 30 న జరిగే ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ఆయా నియోజకవర్గాలలో ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఉదయ్ కుమార్ తెలిపారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే.. బీసీ బిడ్డకే సీఎం పగ్గాలు

### - భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి చిత్తరంజన్ దాస్ కుమార్తె శ్వేతా దాస్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే సీఎం పగ్గాలు బీసీ నాయకునికే ఇస్తామని భారతీయ జనతా పార్టీ ప్రకటించడం జరిగిందని, జడ్చర్ల భారతీయ జనతా పార్టీ అభ్యర్థి చిత్త రంజాన్ దాస్ ను గెలిపించాలని ఆయన కుమార్తె శ్వేత దాస్ పేర్కొన్నారు. శనివారం రాజాపూర్ మండల పరిధిలోని దొండపల్లి,చోక్కంపేట్, గ్రామాలలో ఆమె గడపగడపకు తిరుగుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి చితరంజన్ దాస్ ను గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరి స్వార్థాలకు వారు దోచుకుని దాచుకుంటున్నారు తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని దేశ ప్రధానమంత్రి దేశాన్ని ప్రపంచంలోనే ముందువరుసలో నిలబెట్టాడని, తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ కూడా అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధికి నోచుకుంటుందని , జడ్చర్ల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చిత్తరంజన్ దాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి ఆమె ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఆదిత్య, నరిగే యాదయ్య, బాల్ రాజ్, ప్రశాంత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## యువత మేలుకో గోడపత్రిక ఆవిష్కరణ : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్



**రాజాపూర్, మేజర్ న్యూస్:** జీవో నెంబర్ 46 వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తెర కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువత మేలుకో అనే గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కత్తెర కృష్ణయ్య మాట్లాడుతూ. జీవో నెంబర్ 46 వల్ల గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఎక్కువ మార్కులు సాధించినా.. ఫలితం లేకుండా పోతుందని ఈ జీవో రాజకీయ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలకు, వర్తించదా అని అన్నారు. ఇలాంటి జీవోలు తీసుకొచ్చి ఏ జిల్లా నాయకులకు ఆ జిల్లాలోని రాజకీయంగా పోటీ చేసే అవకాశం కల్పించే జీవోలు తీసుకురండి లేకపోతే నిరుద్యోగులు మిమ్మల్ని క్షమించరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, గోనెల రమేష్, వనపర్తి రమణ, శ్యాంసుందర్ రెడ్డి, నరసింహ, జాకీర్,ప్రశాంత్, అబ్దుల్లా, రాఘవేందర్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రియాంక గాంధీ పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన : నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.



**కోస్గిటౌన్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రియాంక గాంధీ పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నామని శనివారం నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 27న కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ రానున్న సందర్భంగా కోసిగి నుండి తాండూరుకు వెళ్లే ప్రధాన రహదారి కుడివైపున ఏలిప్యడ్, బహిరంగ సభ స్థల%శీ%, పబ్లిక్ గ్యాలరీ, మీడియా గ్యాలరీ, బ్యారికెట్స్, పార్కింగ్, బందోబస్తు, పార్కింగ్ డైవర్షన్ మొదలగు విషయాలపై అధికారులకు భద్రత పరమైన సూచనలు చేశామన్నారు. అనంతరం కేంద్ర బలగాలచే మున్సిపాలిటీలోని తెలుగు వీధి, మున్నూరు వీధి, హట్కర్ వాడ, రామాలయం చౌరస్తా, బాహార్ పేట్, వినాయక్ నగర్, శివాజీ చౌరస్తా వరకు ఫ్లాగ్ మార్చును చేపట్టారు. శాంతి భద్రతల పరిరక్షణ దేంగా పనిచేస్తున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జనార్ధన్, ఎస్ఐ శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి సంక్షేమమే తిరిగి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని గెలిపిస్తవి

### - యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్

**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారత రాష్ట్ర సమితి చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తిరిగి జడ్చర్ల ఎమ్మెల్యేగా డాక్టర్ లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయని బీఆర్ఎస్ యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారు వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం నర్సంపల్లి తండాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రభుత్వం అందించిన పథకాలను, అభివృద్ధి పనులను పార్టీ మేనిఫెస్టో గురించి రాజపూర్ మండల భారత రాష్ట్ర సమితి యూత్ వింగ్ మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఢిల్లీ గుజరాత్ వెళ్లి చేతిలో తెలంగాణ రాష్ట పాలనను పెట్టె ఆలోచనలో తెలంగాణ ప్రజలు లేరని ప్రతిపక్ష పార్టీలను నమ్మే పరిస్థితులలో తెలంగాణ ప్రజలు లేరని కెసిఆర్, ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి చేసిన మంచి పనులు ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ముందుండి పనిచేసే నాయకుడు లక్ష్మారెడ్డి అని అన్నారు. నర్సంపల్లి తాండలో డోర్ టు డోర్ ప్రచారంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గెలుపు కోసమై ఓట్లను అభ్యర్థించినట్లు బంగారి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి మైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణ గౌడ్ పార్టీ ప్రసిడెంట్ పుల్లారెడ్డి, డిప్యూటీ సర్పంచ్ శంకర్ నాయక్ నర్సిములు గౌడ్ ఎన్నం కుమార్ వెంకటేష్ చంద్రయ్య భాస్కర్ మోహన్ తిరుపతి రెడ్యానాయక్ సంతు, నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతలు డబ్బుల పంపిణీ

### - పరిశీలకుడికి కాంగ్రెస్ ఫిర్యాదు



బిఆర్ఎస్ నేతలు డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బొప్పల్లి గ్రామంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడితోపాటు మరికొందరు నేతలు డబ్బులు పంపిణీ చేస్తున్నారంటూ నాగర్ కర్నూల్ ఎన్నికల పరిశీలకుడికి కాంగ్రెస్‌పార్టీ శనివారం రాత్రి ఫిర్యాదు చేసింది. తెలకపల్లి మండలం బొప్పల్లి గ్రామంలో పోలింగ్ బూత్ నంబర్ 217లోని యాదవ కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే తనయుడు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్ తదితరులు డబ్బులు పంపిణీ చేసి ఓటర్లను ప్రభావితం చేస్తున్నారంటూ పరిశీలకుడికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దానికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్లను కూడా పరిశీలకుడికి కాంగ్రెస్ నేతలు అందజేశారు

## విద్యార్థులు విజ్ఞాన రంగంలో రాణించాలి : డిఈఓ



**మహాబుబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ఆర్‌విఎం మీటింగ్ హాల్ లో “”తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సా%శీ%కేతిక మండలి మరియు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం 31వ జిల్లా స్థాయి జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమంను జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో 28 పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు తమ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డిఈఓ రవీందర్ మాట్లాడుతూ, గత సంవత్సరం నేషనల్ చిల్డ్రన్స్ సైన్స్ కాంగ్రెస్ లో జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధించింది. ఈ సంవత్సరం కూడా ఆ పరంపర కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. జడ్.పి.హెచ్.ఎస్ భూత్పూర్, జడ్.పి.హెచ్.ఎస్ నిజాలాపూర్, శ్లోక స్కూల్ జడ్చర్ల ,లిటిల్ స్కాలర్ స్కూల్ మహబూబ్నగర్ నాలుగు ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారని తెలిపారు. బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమానికి ఏమ్ఓ దు%శీ%కుడు శ్రీనివాస్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. న్యాయ నిర్ణేతలుగా పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్, అకడమిక్ కోఆర్డినేటర్ మహమ్మద్ షంషేర్, రిసోర్స్ పర్సన్ నరసింహులు గౌడ్ వ్యవహరించారు.

## ఓటు హక్కుపై అవగాహన సదస్సు



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** యన్ .యస్. యస్ అధికారుల అధ్వర్యంలో శనివారం స్థానిక యం.వి .యస్ కళాశాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్.నాగేంద్ర స్వామీ హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు ఒక వజ్రాయుదం లాంటిదని ప్రతి ఒక్కరూ నీతిగా, నిజాయితీగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించు కావాలన్నారు . విద్యార్థిని ,విద్యార్థులు రేపటి భవిష్యత్ తరాల వారికి మీరు ఆదర్శంగా ఉంటు, అవినీతి తావు లేకుండా నిర్భయంగా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా మీ కుటుంబ సభ్యులకు, ప్రజలకు తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ, యన్.యస్.యస్ వలటీర్స్ చదువుతో పాటు సమాజంలో పాల్గొని సామజిక సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజలనుతమ ఓటు హక్కు పై చైతన్య వంతులుగా తీర్చి దిద్దాలని , ఓటు అనేది ఐదు సంవత్సరాల కొకసారి వస్తుందని తమ ఓటు ను సరైన వ్యక్తి ఎంపిక చేసుకొని వేయాలని చెప్తూ తమ ఓటు ను డబ్బుకు , మందుకు అమ్ముకోకుడదని ప్లే కార్డ్స్‌లో వ్రాసిన స్లొగన్స్ ను విద్యార్థుల చేత చదిపించి ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే పద్మావతి, రిటైర్డ్ ఈ. డి.నాగేంద్ర స్వామీ, రిటైర్డ్ ఆర్ డీ వో బాలయ్య, రిటైర్డ్ డి డి రమేష్ చందు, యన్ యస్ యస్ అధికారులు రాఘవేంద్ర రెడ్డి, స్వరూప, నిరంజన్ గౌడ్, కథర్ వలీ, అధ్యాపకులు సతిస్‌రెడ్డి, శివప్రసాద్ యన్.యస్.యస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# మంత్రి అవినీతిపై బహిరంగ సభకు సిద్ధమేనా ?

### - ఎన్నికల్లో పనిచేయకుంటే భరతం పడతావా? - ఇది రాజరికమా? ప్రజాస్వామ్యమా ?

### - కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** తోమ్మిది సంవత్సరాలుగా అధికార దాహంతో అక్రమంగా దోచుకున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ అవినీతిపై బహిరంగ చర్చకు సద్ధమేనా అని మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి సవాల్ విసిరారు. అధికార యంత్రంగాన్ని గుప్పిట్లో పెట్టుకొని దౌర్జన్యాలు కొనసాగించి మంత్రి ఆయన సోదరుడు కలిసి చేసిన అవినీతిని సమయం వచ్చినప్పుడు బయటపెడతామని హెచ్చరించారు. ఈసారి జరగబోయే ఎన్నికల్లో మంత్రి అరాచాకాలతో విసిగిపోయి కాంగ్రెస్‌లో చేరిన నాయకులను ఉద్దేశించి ఎన్నికల్లో తాను మరోసారి గెలిస్తే పనిచేయని వారి భరతం పడతానని, క్లాక్‌టవర్ వద్ద కట్టేసి కొడతానని మంత్రి చెప్పడం ఆయన ఓటమి భయానికి నిదర్శనం అన్నారు. ఇంతకు మహబూబ్‌నగర్ ప్రజలు మంత్రి చెప్పిందే వేదంగా వినాలనా ఇది ప్రజాస్వామ్య దేశమా రాజరికమా అని ఆయన ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పేదలకు దక్కాల్సిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అర్హులకు కాకుండా ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారు అని తన వద్ద పూర్తి ఆదారాలతో కూడిన జాబిత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇక్కడి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల అక్రమాలపై విజిలెన్స్ విచారణ చేయిస్తామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజలు మంచి, చెడు ఆలోచించి కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. టిఆర్‌యస్ ఎన్నికల ప్రచారంలో రౌడీలను, గూండాలను వెంటపెట్టుకొని ప్రచారం చేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ వెంట రౌడీలు ఉన్నారు అంటు మాట్లాడడం దయ్యాలు వేదాలు వర్ణించినట్లే అన్నారు. విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు యస్. వినోద్ కుమార్, యన్‌పి వెంకటేష్, యం. సురేందర్‌రెడ్డి, బేనహార్, లక్ష్మణ్ యాదవ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించాలి

### - ఎన్నికల పరిశీలకులు సోమేష్ మిశ్రా




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** నవంబర్ 30న వనపర్తి నియోజకవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, నాయకులు సహకరించాలని వనపర్తి ఎన్నికల సాధారణ పరిశీలకులు సోమేష్ మిశ్రా అన్నారు. శనివారం ఉదయం ఐ.డి. ఒ.సి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి అన్ని రాజకియ పార్టీ ప్రతినిధులు, అభ్యర్థులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు వివరిస్తూ నవంబర్ 30 నాడు ఉదయం 5.30 గంటలకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందనీ, అందువల్ల సమయానికి ఏజెంట్లను ఉండేవిధంగా చూసుకోవాలని తెలియజేసారు. ఒకవేళ సమయానికి ఏజెంట్లు రానిపక్షంలో మైక్రో అబ్జర్వర్, పోలింగ్ సిబ్బంది, ఉన్న ఏజెంట్లతో మాక్ పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, నలుగురు కంటే ఎక్కువ మంది ఒకచోట ఎక్కడ గుమికుడవద్దని నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా చర్యలు తీసుకోవడం తప్పదని తెలిపారు. ఓటు వేసిన వారు, వేయాల్సిన వారు నేరుగా ఓటు వేసి ఇళ్ళకు వెళ్లిపోవాలని సూచించారు. కమిషనింగ్ సందర్భంగా రెండు ఈ.వి.యం లు పాడైనందున వాటి స్థానంలో వేరేవి అమర్చేందుకు ఎన్నికల అధికారి స్ట్రాంగ్ రూం నుండి 10 ఈవియం లను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో సప్లిమెంటరీ ర్యాండమైజేశన్ చేసి 10 ఈవియం లు తీసుకున్నారు. పోలింగ్ అయ్యాక పోల్ అయిన ఈవియం లు చిట్యాల వద్ద ఉన్న ఈవియం స్ట్రాంగ్ రూం లో భద్రపరచి పోలీస్ ఫోర్స్ బందోబస్తు, సి.సి. కెమెరాలు పెట్టడం తో పాటు పక్కనే పార్టీ ప్రతినిధులు ఉండి పర్యవేక్షణ చేసుకునేందుకు ఒక రూం సైతం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. హోమ్ ఓటింగ్ పకడ్బందీగా నిర్వహించడం జరిగిందని, ఈ రోజు నుండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది, పోలీస్ సిబ్బంది, అత్యవసర సేవల విభాగం వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వద్ద సైతం ఏర్పాటు చేసుకోవచ్చని తెలియజేశారు. రిటర్నింగ్ అధికారి ఎస్. తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుసార్లు ఓడిన ఆచారికి అవకాశమివ్వండి

### - బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో ఐదు సార్లు ఓడి ఆరోసారి మీ ముందుకు వస్తున్న బిజెపి అభ్యర్థి తల్లోజు ఆచారి కి ఒక్క అవకాశం ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని సీకేఆర్ ఫంక్షన్ హాల్ లో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా అధ్యక్షులు మేకల రాజేందర్ అధ్యక్షతన ఆచారికి మద్దతుగా బీసీ కులాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు, ఈ కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే అభ్యర్థి ఆచారి, బీసీ కులాల జేఏసీ చైర్మన్ గణేష్ చారి, జాతీయ బీసీ కమిషన్ మాజీ వైస్ చైర్మన్ లోకేష్ ప్రజా ప్రతి, బిజెపి నాయకులు దిలీపాచారి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత 40 సంవత్సరాల నుండి ఆచారి ఒకే ఎజెండాగా ఒకే పార్టీలో కొనసాగుతూ ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలు మోసపోతారని, ఫీజుల పేరుతో పేద ప్రజలను దోపిడీ చేయడమే నారాయణరెడ్డి పని అని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. జనాభాలో పిడికెడు శాతం లేనోడు గంపెడు శాతం ఉన్న ప్రజల ఓట్లను కొనాలని చూస్తున్నారని వారి ప్రలోభాలకు లొంగకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల ప్రజలు ఆచారి కి అండగా నిలిచి ఎమ్మెల్యేగా గెలిపించాలని శ్రీనివాస్ గౌడ్ ప్రజలను కోరారు, ఆచారి ఎమ్మెల్యేగా గెలిస్తే సీఎం లేదా డిప్యూటీ సీఎం అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం ఆచారి మాట్లాడుతూ ఓడిన గెలిచిన ఇదే చివరి ఎన్నికని ఆచారి భావోద్వేగంతో మాట్లాడారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీ ఇంటి బిడ్డగా ఈ ప్రాంత ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని చెప్పారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆచారి ప్రజలను కోరారు. కార్యక్రమంలో మహేందర్, దుర్గా ప్రసాద్, పెద్ద య్య యాదవ్, కృష్ణ గౌడ్, గంగాధర్, రాఘవేందర్ ,గౌడ్ బోడ నరసింహ, లక్ష్మయ్య గౌడ్, వివేకానంద, నరేష్ చారి, రవి గౌడ్, సోమాజి, శ్రీధర్, 14 బీసీ కులాల ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓపిలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోటీ హక్కును వినియోగించుకోవాలి - కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల మేజర్ న్యూస్:** ఎన్నికల్లో విధులు నిర్వహించే ఓ.పి.ఓలు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. శనివారం గద్వాల ఎం .ఎ ఎల్.డి డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన ఓపిఓల శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి అపుర్వ్ చౌహాన్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గానికి సంబంధించి 731 మంది ఉద్యోగ సిబ్బందిఉన్నారని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకుంటారని, ఈరోజు, రేపు జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. వనపర్తి, ఆలంపూర్, దేవరకద్ర ,కొల్లాపూర్ నియోజకవర్గాల నుండి వచ్చిన వారు ఆయా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును మొత్తం 7 రూమ్‌లలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లచే ఓపిఓలకు పి.పి.టి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. పోలింగ్ రోజు ఎన్నికల నియమావళి ప్రకారం సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆలంపూర్ నియోజయకవర్గానికి సంబంధించి ఎర్రవల్లిచౌరస్తాలోని ఏకశిల పాటశాల నందు ఓ పి ఓ లకు శిక్షణ కార్యక్రమం, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు వేయడాన్ని రిటర్నింగ్ అధికారి చంద్రకళతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఓ.పి.ఓలు మొత్తం 600 మంది ఉద్యోగులు ఉన్నారని పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వినియోగించుకున్నారని తెలిపారు. ఈరోజు ఓ.పి.ఓ లు , ట్రైనర్లు ఓటు వేయని వారు రేపు పోస్టల్ బ్యాలట్ ద్వారా ఓటు వేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ , ఆర్.డి.ఓ చంద్రకళ ,ఎస్.డి .సి సుబ్రహ్మణ్యం, ఎం.ఆర్.ఓ నరేందర్, మంజుల సిబంది పాల్గొన్నారు.